
జనసేన



JANASENA

# భీమవరం అసెంబ్లీ నియోజకవర్గ మేనిఫెస్టో

1. అల్లూరి సీతారామరాజు గారికి 100 అడుగుల శిలా విగ్రహాన్ని ఏర్పాటు చేయబడును.

2. యల్లాప్రగడ సుబ్బారావు గారి పేరు మీద 1000 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి దాని ద్వారా ఉచిత వైద్యం అందించబడును.

3. డొక్కా సీతమ్మ గారి పేరు మీద మొట్టమొదటగా భీమవరంలో మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేయబడును.

4. భీమవరంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తాం.

5. భీమవరం పట్టణాన్ని ఒక మోడరన్ మినీ - మెట్రో సిటీ ( Modern Mini Metro City ) గా తీర్చిదిద్దుతాం. భీమవరాన్ని ఒక కమర్షియల్ క్యాపిటల్ గా నిర్మిస్తాం.

6. భీమవరంలో ఇంటర్నేషనల్ “ఆక్వా- Exhibition and Trade”సెంటర్ ను 100 ఎకరాల స్థలంలో Rs .1000 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తాం.

7. భీమవరానికి ఎయిర్ పోర్ట్ నిర్మించే ఏర్పాటు చేస్తాం.

8. సాహితి, కళా రంగాలకు ప్రసిద్ధి చెందిన భీమవరంలో ఒక Cultural Center ను ఏర్పాటు చేస్తాం.

9. పండ్లు, కూరగాయలు, చేపలు/రొయ్యలు, వివిధ రకాల మాంసం విక్రయానికి, ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు సకల సౌకర్యాలతో భీమవరంలో మెగా మార్కెట్ ( Mega Market ) ఏర్పాటుచేస్తాం.

10. అన్ని ఆక్వా కల్చర్ పారిశ్రామిక సంస్థలు, మిగతా కాలుష్యం కలిగించే అన్ని పారిశ్రామిక సంస్థలు Zero - Liquid Discharge ని అనుసరించి కలుషిత నీరును శుద్ధీకరణ చేయిస్తాం. ఈ టెక్నాలజీ ప్రవేశ పెట్టడానికి, తక్కువ వడ్డీ రుణాలు, సబ్సిడీలు ఆయా పరిశ్రమలకు ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

11. భీమవరం వన్ టౌన్ నుంచి టు టౌన్ కు సులువుగా ప్రయాణం చేయటానికి కొత్త వంతెనలు నిర్మిస్తాం.

12. భీమవరం నగరానికి బైపాస్ రోడ్ వేయిస్తాం.

13. భీమవరంలో కాలుష్య ఇబ్బంది లేకుండా దూర ప్రాంతంలో డంపింగ్ యార్డ్  ఏర్పాటు చేస్తాం.

14. భీమవరంలో నియోజకవర్గంలో పోరంబోకు భూముల్లో ఇళ్ళు లేని వారికి బహుళ అంతుస్థుల భవనాల ద్వారా గృహ వసతి కల్పిస్తాం.

15. నగరానికి కావలిసిన డ్రైనేజీ సౌకర్యం, Sewerage సౌకర్యం కోసం కొత్త పథకాన్ని తీసుకొస్తాం.

16. విజ్జేశ్వరం నుంచి భీమవరానికి పైపులైన్లు ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా చేస్తాం.

17. సరికొత్త భీమవరం సిటీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేసి నగరాన్ని మరియు పరిసర ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం.

18. రైల్వే ఓవర్ బ్రిడ్జెస్ / రైల్వే అండర్ పాసెస్ మరియు ఫ్లై ఓవర్ సౌకర్యాలను ఏర్పాటు చేసి, ట్రాఫిక్ సమస్యల నుండి ప్రజలకు వెసులుబాటు కల్పిస్తాం.

JanaSena Party, Plot No.72, Prashasan Nagar, Jubilee Hills, Hyderabad, Telangana - 500033 India
contact@janasenaparty.org +91-40-23545990
www.janasenaparty.org /janasenaparty

19. అధునాతన ESI హాస్పిటల్ ఏర్పాటు చేస్తాం.
20. సిటీ రోడ్లకు మరమ్మతులు గావించి అవసరమైన చోట్లలో రోడ్లను విస్తరింపజేస్తాం.

21. యనమదుర్రు కాలుష్య నివారణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి ఒక సంవత్సరం లోపల ఈ సమస్యకు పరిష్కారం కనుగొంటాం.
22. భీమవరం నగరంలోని ప్రతి ఇంటికి మంచినీటిని సరఫరా చేస్తాం.
23. భీమవరం మండలంలో తాగు నీటి సమస్యతో కష్టపడుతున్న ప్రతి గ్రామానికి మంచి నీటి వసతిని 2 సంవత్సరాల లోపల ఏర్పాటుచేస్తాం.
24. తుందుర్రు ఆక్వా పరిశ్రమను పూర్తిగా అధ్యయనం చేసి తగిన పరిష్కారం కనుగొంటాం.
25.వీరవాసరం మండలంలో ఉన్న గ్రామాలకు తాగునీటి సమస్య అతి తీవ్రంగా ఉంది. చెరువులు, కాలువలు కలుషితమైపోయాయి. ఈ గ్రామాలన్నిటికి సురక్షితమైన త్రాగు నీరు అందజేస్తాం.
26. వీరవాసరంలో ఉన్న డ్రైనేజీ సమస్యని సంవత్సరం లోపల పరిష్కరిస్తాం.
27. వీరవాసరం మండలంలో ఉన్న PHC ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం.
28. వీరవాసరంలో ఉన్న పేద ప్రజలందరికి ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేస్తాం. బహుళ అంతస్థుల ఇళ్ళు కట్టించి, అందరికి గృహ వసతిని కల్పిస్తాం.
29. వీరవాసరంలో fire station ను ఏర్పాటు చేస్తాం.
30. వీరవాసరం, భీమవరం మండలంలో ఉన్న అన్ని రహదారులను మరమ్మతులు చేయిస్తాం, కొత్తరోడ్లను నిర్మిస్తాం.
31. వీరవాసరంలో ఫంక్షన్ హాల్ ( 2000 capacity ) నిర్మిస్తాం.
32. వీరవాసరంలో మార్కెట్ షెడ్స్/యార్డ్స్ ను నిర్మిస్తాం.
33. వీరవాసరం, భీమవరం మండలాల్లో గ్రామ అవసరాల మేరకు స్మశానవాటికలు ఏర్పాటు చేస్తాం.
34. ST ప్రజలందరికి గృహ వసతి ఏర్పాటు చేస్తాం.
35. వీరవాసరంలో ఉన్న పాలిటెక్నిక్ మరియు ఎయిడెడ్ కాలేజీలకు అన్ని సదుపాయాలను కల్పిస్తాం.
36. భీమవరం, వీరవాసరంలో ఉన్న అన్ని అంగన్వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తాం.
37. గొంతేరు, తొక్కోడు, బసవరాజుకోడు డ్రైన్లను సరిచేసి రైతులకు ముంపు బాధ నుండి విముక్తి కల్పిస్తాం
38. వివిధ గ్రామాలలో పూర్తి చేయకుండా వదిలి వేసిన గృహ నిర్మాణాలను పూర్తి చేస్తాం.
39. భీమవరం నియోజకవర్గంలో ఆర్.టి.సి బస్సు వసతిని పూర్తిగా మెరుగుపరుస్తాం. వీరవాసరంలో నూతన బస్టాండ్ కట్టిస్తాం, ఉన్న బస్టాండ్ ను వెంటనే మరమ్మతు చేయిస్తాం.
40. సర్వే చేయించి వీరవాసరంకి బైపాస్ రోడ్డు ను నిర్మిస్తాం.
41. మంచి ఉద్యానవనాలు, వ్యాయామశాలలు, ఆట స్థలాలను భీమవరం సిటీలో ఏర్పాటు చేయిస్తాం.

42. భీమవరం IT & SOFTWARE సెకండ్ టయర్ ( Second Tier ) సిటీగా తీర్చిదిద్దుటకు IT Park ను ఏర్పాటు చేస్తాం.

43. భీమవరం నుంచి హైవేస్ ను కలిపే అన్ని రహదారులను ఫోర్ లేన్, సిక్స్ లేన్ గా విస్తరింపచేస్తాం.

44. LACE పరిశ్రమలకు ప్రత్యేక మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి చేయూతనిస్తాం.

45. భీమవరంలో ఆక్వా కల్చర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఏర్పాటు చేస్తాం.

46. భీమవరంలో కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఏర్పాటు చేస్తాం.

47. యనమదుర్రు డ్రైన్ పై 5 వంతెనలు మరియు అప్రోచ్ రోడ్స్ సంవత్సరంలో ఏర్పాటు చేస్తాం.

48. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

49. భీమవరంలో మహిళా పోలీస్ స్టేషన్, మహిళా కోర్టు, మహిళల భద్రతకై ఉమెన్ టీమ్స్ ఏర్పాటు చేయిస్తాం.

50. దొంగపిండి శివారు పశ్చిమ గోదావరి లక్ష్మీపురం లాకులు ( కృష్ణ జిల్లా ) కలిపే ఉప్పుటేరు బ్రిడ్జ్ నిర్మిస్తాం. దొంగపిండి, గోగుతిప్ప పరిసర గ్రామాలు రైతుల పొలాలు బొండాడ కాలువకి అవతలవున్నాయి. ప్రస్తుతం పడవల మీద కాలువ దాటవలసివస్తుంది. ఈ కాలువకి తక్షణమే వంతెన నిర్మిస్తాం.